క్లుప్తంగా

అభివృద్ధి పనులు ప్రారంభం



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఆనంద్ కుమార్, శ్రీధర్

విశాఖ విద్య: జీవీఎంసీ 52వ వార్డు శాంతినగర్ కాలనీలో నూతనంగా అభివృద్ధి చేసిన రహదారిని వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, ఏపీఎంఎస్ఎంఈడీసీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ శుక్రవారం డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 52వ వార్డులో గతంలో ఎన్నడూ లేని రీతిలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు నాయకులు జియ్యాని విజయ్, 90వ వార్డు నాయకులు నమ్మి శ్రీను పాల్గొన్నారు.

ముగిసిన స్వచ్ఛత పక్వాడా



లయోలా ఓల్డేజ్ హోమ్‌కు మెటీరియల్ అందిస్తున్న ఎన్ఎస్టీఎల్ ఉద్యోగులు

గోపాలపట్నం: ఎన్ఎస్టీఎల్‌లో స్వచ్ఛత పక్వాడా పక్షోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ నెల 1న ప్రారంభమైన కార్యక్రమాల్లో ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబసభ్యులు, మహిళా కల్యాణ మంచ్ సభ్యులు, రామ్‌నాథ్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో మెయిన్ గేటు వద్ద మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఎన్ఎస్టీఎల్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెందుర్తి లయోలా ఓల్డేజ్ హోమ్‌లో హైజనిక్ మెటీరియల్స్ వితరణ చేశారు. పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో సీహెచ్‌వీ సత్యశ్రీనివాస్, అశోక్ కుమార్, రాహుల్ దీక్షిత్, ఉద్యోగులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవానికి ఏర్పాట్లు



శ్రీధర్‌తో చర్చిస్తున్న ఏసీపీ రాజీవ్ కుమార్

విశాఖ విద్య: జీవీఎంసీ 52వ వార్డు పరిధిలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కల్యాణోత్సవానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రహదారి పక్కనే ఆలయం ఉండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా ఏసీపీ రాజీవ్ కుమార్ శుక్రవారం డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌తో ఉత్సవాల నిర్వహణ, చేపడుతున్న ఏర్పాట్లపై చర్చించారు.

గౌరమ్మకు సారె సమర్పణ

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం రాత్రి అమ్మవారికి సారె సమర్పించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. భక్తులంతా కలసి తయారు చేసిన వివిధ రకాల పిండి వంటలను అమ్మవారి మూర్తుల ముందు ఉంచారు.

పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందన



పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మల్కాపురం: రంగోత్సవ్ సెలబ్రేషన్స్ ముంబయ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కలరింగ్- హ్యాండ్ రైటింగ్ పోటీల్లో స్కూల్ ఆఫ్ వండర్స్ కిడ్స్ విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. 15 మంది విద్యార్థులతో పాటు చిత్రకళ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మనోహర్‌ను శుక్రవారం స్కూల్ డైరెక్టర్ మళ్ల రామనాయుడు, ప్రిన్సిపాల్ శర్వాణి అభినందించారు.

నాడు

ప్రజలకు అవసరమైన వీధి కాలువలు, ప్రధాన కాలువలు తగినన్ని లేక ఇబ్బందులు పడేవారు. ఇళ్లల్లో ఉపయోగించిన వాడుక నీరు, వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక రోడ్లపై నిలిచిపోయి నానా అవస్థలు పడేవారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దోమలు, దుర్వాసనతో ప్రజలు సహవాసం చేసేవారు. తరచూ ప్రజలు అనారోగ్యాల బారిన పడేవారు.

నేడు


నేడు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి దిశగా అడుగులు పడ్డాయి. ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం కోట్లాది రూపాయిలు విడుదల చేసి అభివృద్ధికి పెద్దపీట వేసింది. ఆ నిధులతో డ్రైన్లు, కాల్వలు నిర్మించి మురుగు కష్టాలకు చెక్ పెట్టింది. దీంతో అంతటా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.





62వ వార్డులో నిర్మించిన డ్రెయిన్

మురుగు..కనుమరుగు



దుర్గానగర్‌లో నిర్మించిన డ్రెయిన్

- సీసీ కాలువలు, డ్రైన్ల నిర్మాణం
- మురుగు, వరద నీరు ప్రవాహానికి లైన్ క్లియర్
- రూ. 70 లక్షలతో పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

సింధియా: ప్రజల చిరకాల కోరిక అయిన రోడ్లు, కల్వర్టులు, కొండవాలు ప్రాంతాల్లో మెట్లు, రక్షణ గోడల నిర్మాణాలు పూర్తయ్యాయి. జీవీఎంసీ 40, 62 వార్డుల ప్రజల కష్టాలు తీరాయి. రోడ్ల విస్తరణతో పాటు మురుగు, వర్షపునీరు సాఫీగా పారేలా డ్రైనేజీలు నిర్మించారు.

ఆడారి చొరవతోనే సాధ్యం

జీవీఎంసీ 40, 62 వార్డుల్లోని పలు ప్రాంతాల్లో డ్రైన్లు, రోడ్ల వంటి పలు అభివృద్ధి పనులు కలగానే మిగిలిపోయాయి. టీడీపీ హయాంలో ప్రణాళికల పేరుతో హడావుడి చేసి వదిలేశారు. దీంతో నిర్మాణ పనులు కాగితాలకే పరిమితమయ్యాయి. అయితే పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా ఆడారి ఆనంద్‌కుమార్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అభివృద్ధి పనులు పరుగుపెడుతున్నాయి. ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి నిధుల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ చూపడంతో అప్పటి వరకు కలగా ఉన్న నిర్మాణ పనులు పట్టాలెక్కాయి. ప్రభుత్వ సాయంతో నేడు అంతర్గత రోడ్డు నిర్మాణ పనులతో పాటు రోడ్డుకు ఇరువైపులా డ్రెయిన్లు , మెట్ల, రక్షణగోడల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన జరగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాణ పనుల వివరాలు

జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీలో రూ. 40 లక్షలతో డ్రెయిన్లు నిర్మాణం

జీవీఎంసీ 62వ వార్డు ఎస్సార్‌కాలనీ, దుర్గానగర్, త్రినాథపురంలో రూ.30 లక్షలతో డ్రెయిన్లు, మెట్ల నిర్మాణం

ప్రభుత్వ పనితీరు అమోఘం



ప్రస్తుత ప్రభుత్వ పనితీరు అమోఘంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో ప్రణాళికలు సిద్ధం చేసినా పనులు మాత్రం జరగలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అభివృద్ధి పనులపై దృష్టి సారించారు. పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ నియోజకవర్గ అభివృద్ధిపై మరింత ఆసక్తి చూపడంతో అభివృద్ధి పనులు చకచకా సాగుతున్నాయి. ప్రజల ఇబ్బందులు తీరడంతో సంతోషంగా ఉన్నారు.

– నాగేశ్వరరావు, 40వ వార్డు,కార్పొరేటర్

ఇబ్బందులు తొలగాయి



గతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ఎటు చూసినా మురుగే దర్శనమిచ్చేది. చెత్త కుప్పలు గుట్టలు గుట్టలుగా దర్శనమిస్తుండేవి. దీంతో నిత్యం రోగాలతో సతమతమవుతుండేవాళ్లం. తాజాగా నూతన రోడ్డు నిర్మాణంతో రోడ్డుకు ఇరువైపులా డ్రెయిన్లు నిర్మించడంతో ఏళ్ల తరబడి ఉన్న సమస్య తీరింది. మురుగు కష్టాలకు చెక్ పడింది.

– బైరాగినాయుడు, 63వ వార్డు

కళ్ల ముందే అభివృద్ధి



రోడ్డు విస్తరణ సమస్యకు పరిష్కారం చూపడమే కాకుండా గ్రామంలో పలు ప్రధాన సమస్యలు సైతం తీరాయి. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని వాటిని కూడా ఈ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేస్తున్నారు. రోడ్ల విస్తరణ మాత్రమే కాకుండా కాలువలు, కల్వర్టు పనులు కూడా చేపడుతున్నారు. అభివృద్ధి కళ్లముందే కనిపిస్తుంది.

– పోతురాజు, 40వ వార్డు

పేదల కష్టాలు తెలిసిన జగనే కావాలి

జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: పేదల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి మనకు కావాలి... అలాంటి ముఖ్యమంత్రిని మనం చూస్తున్నాం... ఆయన పేదలకు చేస్తున్న మేలును చూస్తునాం... ఆ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ మనకు కావాలని జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు, జేసీఎస్ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు అన్నారు. జీవీఎంసీ 91వ వార్డు 472 సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇక్కడి సచివాలయంలో ప్రభుత్వ పథకాల వివరాల బోర్డుతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధిలో మన రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. ఇదే అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని కోరారు. బాబు, పవన్ వస్తే వలంటీర్లు, సచివాలయ వ్యవస్థను తీసేస్తారని తెలిపారు. ప్రజలకు మంచి సేవలు అందిస్తున్న వ్యవస్థలను తొలగించి వారి కార్యకర్తలకు అప్పగిస్తారని ఆరోపించారు. వారు వస్తే ఎలా ఉంటుందో గతంలో మీరంతా అనుభవించారన్నారు. టీడీపీ హయాంలో ఆసరా వంటి ఏపథకం కావాలన్నా లంచాలు ఇవ్వాల్సిందేనని తెలిపారు. పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. పేదలకు పింఛన్లు, ఏ కష్టమొచ్చినా నేనున్నానంటూ అండగా నిలుస్తున్నారని.. ఆయనకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సచివాలయం పరిధిలో వివిధ పథకాల కింద రూ.14.36 కోట్లు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు అప్పలస్వామి నాయుడు, గుణిశెట్టి శ్రీనివారావు, గేదెల మురళీకృష్ణ, సీవో ఝూన్సీ, నాయకులు దేరెడ్ల సత్యనారాయణ, చుక్క పైడిరాజురెడ్డి, ఊటపల్లి గోవిందు, వై. శ్రీను, జీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత పొట్టి శ్రీరాములు

డీవీఈవో రాధ



అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్



శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీవీఈవో రాధ



పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీటీసీ రాజారత్నం తదితరులు

విశాఖ విద్య: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తిగా నిలుస్తారని జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి బి. రాధ అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆర్ఐవో కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు కృషి ఎప్పటికీ మరులేనిదన్నారు.

ఘన నివాళి

అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఘన నివాళులర్పించారు. క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆయన స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీఎస్.కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

గోపాలపట్నం: మాధవధారలోని రవాణాశాఖ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఉపరవాణా కమిషనర్ రాజారత్నం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఇన్‌చార్జి ఆర్టీవో రామ్ కుమార్, మనీషా, ఏవోలు కుమారి, విమలపాల్గొన్నారు.

జనం మెచ్చిన నాయకుడు సీఎం జగన్



సంక్షేమ పథకాల డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న బద్రీనాథ్

సింధియా: విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన జనం మెచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని వైఎస్సార్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్ అన్నారు. జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్ సచివాలయ పరిధిలో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బద్రీనాథ్ పార్టీ జెండా ఎగురవేసి, నాలుగున్నరేళ్లలో వార్డు పరిధిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని సూచించే డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో భీశెట్టి గణేష్, భోగవిల్లి నాగభూషణం, నక్కా సూర్యనారాయణ, మసేనమ్మ, వార్డు వలంటీర్లు, గృహసారథులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సైనిక లాంఛనాలతో సీఐఎస్ఎఫ్ జవాను అంత్యక్రియలు



మధు భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న జవాన్లు

గోపాలపట్నం: సీఐఎస్ఎఫ్ జవానుకు సైనిక లాంఛనలతో శుక్రవారం యల్లపువానిపాలెంలో అంత్యక్రియలు నిర్వహించారు. యల్లపువానిపాలేనికి చెందిన పెట్ల మధు(40) సీఐఎస్ఎఫ్ జవానుగా పని చేస్తున్నారు. ఇటీవల రాజస్థాన్ ఎన్నికల విధులకు హాజరయ్యారు. అక్కడ ఈ నెల 13న గుండె పోటుతో మృతి చెందడంతో ఆయన భౌతిక కాయాన్ని యల్లపువానిపాలెం తీసుకు వచ్చారు. ఇక్కడ జవాన్లు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు చేశారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



89వ వార్డు నాగేంద్రకాలనీలో శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆడారి ఆనంద్ కుమార్

వైఎస్సార్‌సీపీ 'పశ్చిమ' సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం: నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే ప్రభుత్వం తమదని వైఎస్సార్‌సీపీ విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, ఎంఎస్ఎంఈడీసీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు.

కొత్తపాలెం నాగేంద్ర కాలనీలో రహదారి, కాల్వల పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి నాయకులతో కలిసి శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డికి అధికారం ఇస్తేనే అభివృద్ధితో పాటు సంక్షేమం కొనసాగుతుందని చెప్పారు. అనంతరం స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో 89వ వార్డు క్లస్టర్ అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఆళ్ల పైడిరాజు, మాజీ కార్పొరేటర్ అయితంశెట్టి కోటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జి గేదెల మురళీకృష్ణ, నాయకులు మళ్ల శ్రీనివాసరావు, చంద్రరావు, షేక్ రహమాన్, రమణమ్మ, పి. విజయ్, కృష్ణారావు, ఎన్. చిన్ని తదితరులు పాల్గొన్నారు.



90వ వార్డులో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఆనంద్ కుమార్

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

విశాఖ విద్య: ప్రజానీకం అవసరాల మేరకు కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. జీవీఎంసీ 90వ వార్డు బాజీ జంక్షన్ వంశీ సూపర్ మార్కెట్ వద్ద రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైనేజీ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతులు పెంపొందించడమే లక్ష్యంగా నిధులు కేటాయింపు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు నమ్మి శ్రీను,చుక్క ప్రసాద రెడ్డి, వెంకటేశ్వరరావు, సీతారామరాజు నగర్ కాలనీ అధ్యక్షులు మద్దిపాటి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

కళాసేవ గొప్పది

- జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు
- ఘనంగా కళాసేవా పీఠం 8వ వార్షికోత్సవం



బెహరా భాస్కరరావును సత్కరిస్తున్న గోపాలపట్నం కళాసేవా పీఠం సభ్యులు

గోపాలపట్నం: కళాకారులను గుర్తించి వారికి సేవ చేయడం గొప్పవిషయం అని జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు అన్నారు. గోపాలపట్నం పౌర గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన గోపాలపట్నం కళాసేవా పీఠం 8వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. కళాసేవా పీఠం చేస్తున్న కార్యకలాపాలు కళాకారులకు ప్రోత్సాహంగా నిలుస్తున్నాయన్నారు. కళా సేవా పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు నందవరపు సోములు, అధ్యక్షుడు గొరకల రామదాసు, మాజీ అధ్యక్షుడు చందు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జి. సింహాచలం తదితరులు భాస్కరరావును ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో కోశాధికారి భాస్కర్ పాణిగ్రాహి, గ్రంథాలయ అధికారి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కేవీల్లో ఘనంగా వార్షిక క్రీడా దినోత్సవం



కేవీ-1లో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్

సింధియా: సింధియా దరి నౌసేనాబాగ్‌లోని కేంద్రీయ విద్యాలయం (కేవీ-1)లో 41వ వార్షిక క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ కె.బాబూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఐఎన్ఎస్ సర్కార్ సీఏవో కమాండర్ రాజశేఖర్, నామిని చైర్మన్ మీనా కుమారి, లెఫ్టినెంట్ కమాండర్ కౌశిక్, కేవీ-2 ప్రిన్సిపాల్ కె.సూర్యప్రకాశరావు జ్యోతి ప్రజల్వన చేసి పోటీలను ప్రారంభించారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు అతిథులు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కేంద్రీయ విద్యాలయంలో బహుమతులు అందజేస్తున్న లెఫ్టినెంట్ కమాండర్ హర్షిత

కేంద్రీయ విద్యాలయంలో..

మల్కాపురంలోని కేంద్రీయ విద్యాలయంలో 57వ వార్షిక క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాలయ కమిటీ చైర్మన్, కమాండెర్ ఫెర్నాండెజ్, లెఫ్టినెంట్ కమాండర్ హర్షిత జ్యోతి ప్రజల్వన చేసి వేడుకలను ప్రారంభించారు. 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు నృత్య, నాటికలను ప్రదర్శించారు.